క్లుప్తంగా

సీఎం సహాయనిధి చెక్కు అందజేత


ధరణీధర్‌కు చెక్ అందజేస్తున్న పేరాడ తిలక్

నందిగాం: మండలంలోని కాపుతెంబూరుకు చెందిన పోలాకి ధరణీధర్‌కు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి వచ్చిన చెక్కును ఆయన తండ్రి జగదీష్‌కు రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ ఆదివారం అందజేశారు. ధరణీధర్ ఎముకలు, కండరాల వ్యాధితో బాధపడుతున్నాడు. సీఎం రిలీఫ్ ఫండ్ కోసం మంత్రి సీదిరి అప్పలరాజు ద్వారా దరఖాస్తు చేసుకున్నారు.దీంతో రూ.2లక్షల 40వేలు మంజూరైంది. కార్యక్రమంలో కొల్లి హరిబాబు, రేగల కూర్మారావు, కణితి నారాయణమూర్తి, కణితి రామచంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఔదార్యం


బాలసదనంలో దానం చేస్తున్న విద్యార్థులు

పలాస: రామక్రిష్ణాపురంలోని శ్రీసత్యసాయి విద్యావిహార్ విద్యార్థులు ఔదార్యం కనబరిచారు. పాకెట్ మనీగా దాచుకున్న డబ్బులతో పలాస కాశీబుగ్గ పట్టణంలోని బాలసదనం విద్యార్థులకు ఆదివారం అన్న ప్రసాదం అందజేశారు. కార్యక్రమంలో ట్రస్టు చైర్మన్ మల్లా రామేశ్వరరావు, ప్రిన్సిపాల్ ప్రీతి చౌదరి, ఉపాధ్యాయులు లింగరాజు, శ్రీను, శరత్, మమత తదితరులు పాల్గొన్నారు.

నాయకులకు సన్మానం


రాజశేఖరరెడ్డి, నాగరాజురెడ్డిలను సన్మానిస్తున్న దృశ్యం

ఇచ్ఛాపురం రూరల్: మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన తేలుకుంచి సర్పంచ్ పాతిర్ల రాజశేఖరరెడ్డిని, జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యుడిగా ఎన్నికైన తిప్పన నాగరాజురెడ్డిని ఆదివారం స్థానిక ఎంపీపీ కార్యాలయంలో సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ బోర పుష్ప, జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, వైస్ ఎంపీపీలు దువ్వు వివేకానందరెడ్డి, దున్న గురుమూర్తి, మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలి


మాట్లాడుతున్న పిరియా సాయిరాజ్

ఇచ్ఛాపురం రూరల్: వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ కన్వీనర్ పిరియా సాయిరాజు అన్నారు. ఆదివారం ఇచ్ఛాపురంలో మండల వైఎస్సార్‌సీపీ నాయకులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండే ఇచ్ఛాపురం మండలాన్ని నాలుగున్నరేళ్లలో అభివృద్ధి పథంలో నడిపించామని, ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను అందిస్తున్న నేపథ్యంలో ప్రజలకు ఓట్లు అడిగే అర్హత మనకే ఉందన్నారు. నూతనంగా ఎన్నికైన మండల పార్టీ అధ్యక్షుడు పాతిర్ల రాజశేఖరరెడ్డి, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ తిప్పన నాగరాజులు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. సమావేశంలో రాష్ట్ర రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ డి.లోకేశ్వరరెడ్డి, ఎంపీపీ బోర పుష్ప, మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు, వైస్ ఎంపీపీలు దువ్వు వివేకానందరెడ్డి, దున్న గురుమూర్తి, సర్పంచ్‌లు నర్తు వరప్రసాద్, నీలాపు సారథిరెడ్డి, కారంగి త్రినాథ్‌రెడ్డి, సాడి గురుమూర్తి, ఇసురు తులసీరాం, వలపల రమన, ఎంపీటీసీలు ఆశి మంధాకిని, మరడ వలసయ్య, ఆశి కృష్ణారెడ్డి, నీలాపు చంద్రయ్య, బదకల మోహన్‌దాస్, లోపింటి దీనబందురెడ్డి, ఎన్.చిరంజీవి, రంగాల కృష్ణారెడ్డి, రాంపత్ని చిట్టిబాబు, బి.పాపయ్య, తిప్పన నాగరాజురెడ్డి పాల్గొన్నారు.

డాక్టర్ల విభాగ కమిటీ ఉపాధ్యక్షునిగా శేషుయాదవ్


ఉలాల శేషుయాదవ్

ఇచ్ఛాపురం: వైఎస్సార్‌సీపీ రాష్ట్ర డాక్టర్ల విభాగ కమిటీ ఉపాధ్యక్షులుగా స్థానిక వైద్యులు ఉలాల శేషుయాదవ్‌ని నియమితులయ్యారు. ఈ సందర్భంగా కౌన్సిల్ సభ్యులు, పార్టీ కార్యకర్తలు ఆదివారం అభినందనలు తెలిపారు.

కాశీబుగ్గ: వైఎస్సార్‌సీపీ జిల్లా డాక్టర్స్ విభాగంలో పలాస నియోజకవర్గం తరఫున జిల్లా కార్యదర్శిగా మజ్జి హేమరాజు, సంయుక్త కార్యదర్శులుగా మద్దిల పాపారావు, మామిడి భాస్కరరావు, పందిరి మోహన్‌లకు చోటు దక్కింది. వీరిని పార్టీ నాయకులు ఆదవారం అభినందించారు.


కంచిలి: కొక్కిలిపుట్టుగలో శ్రమదానం చేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, సమన్వయకర్త సాయిరాజ్


కవిటి: కొత్తపుట్టుగలో శ్రమదానంలో పాల్గొన్న ఎమ్మెల్సీ నర్తు రామారావు


నందిగాం: స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో పాల్గొన్న పేరాడ తిలక్ తదితరులు


కాశీబుగ్గ: పలాస సీహెచ్‌సీ వద్ద చెత్త ఊడ్చుతున్న చైర్మన్ దట్టీరు భవానీశంకర్, వైద్య సిబ్బంది

స్వచ్ఛంగా..స్వచ్ఛతగా..!

పరిసరాల పరిశుభ్రతే లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛత హీ సేవా(స్వచ్ఛభారత్) కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలు, ప్రభుత్వ కార్యాలయాల ఆవరణాల్లో శ్రమదానం నిర్వహించి పరిసరాలను శుభ్రం చేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్


టెక్కలి: కె.కొత్తూరు అండర్ పాసేజ్ రోడ్డులో శ్రమదానం చేస్తున్న సర్పంచ్ శంకర్


ఇచ్ఛాపురం రూరల్: తేలుకుంచిలో ర్యాలీలో పాల్గొన్న ఎఫ్‌ఆర్‌ఓ మురళీకృష్ణంనాయుడు, కన్వీనర్ పి.రాజశేఖరరెడ్డి


పలాస: బ్రాహ్మణతర్లాలో పారిశుద్ధ్య పనులు చేస్తున్న అధికారులు, గ్రామస్తులు


కవిటి: స్వచ్ఛతాహీ సేవ ర్యాలీ నిర్వహిస్తున్న కేజీబీవీ బాలికలు, సిబ్బంది


కోటబొమ్మాళి: ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయం ఆవరణలో శ్రమదానం చేస్తున్న జెడ్పీటీసీ, అధికారులు


కోటబొమ్మాళి: మెయిన్‌రోడ్డులో శ్రమదానం చేస్తున్న సర్పంచ్ కాల్ల సంజీవరావు


మందస: శ్రమదానం చేస్తున్న అధికారులు, వైఎస్సార్ సీపీ నాయకులు


ఇచ్ఛాపురం రూరల్: కొఠారీలో స్వచ్ఛతే సేవలో పాల్గొన్న సర్పంచ్ దుక్క ధనలక్ష్మీ


టెక్కలి: ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో శ్రమదానం చేస్తున్న సర్పంచ్ గొండేల సుజాత


వజ్రపుకొత్తూరు రూరల్: గరుడబద్రలో శ్రమదానం చేస్తున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు


ఇచ్ఛాపురం: గాంధీపార్కులో ప్రతిజ్ఞ చేస్తున్న వైస్ చైర్మన్ భారతిదివ్య కౌన్సిల్‌సభ్యులు తదితరులు


సోంపేట: పరిసరాలను పరిశుభ్రం చేస్తున్న ఎంపీపీ నిమ్మన దాస్


కాశీబుగ్గ: స్వచ్ఛతా హీ సేవలో పాల్గొన్న కమిషనర్ నాగేంద్రకుమార్, సిబ్బంది


కంచిలి: ఎస్‌ఆర్‌సీపురంలో శ్రమదానం చేస్తున్న సర్పంచ్ దొక్కరి తులసి బలరాం

మత్స్యకారులతో మమేకం

- శనివారం నుంచి ఆదివారం వరకు బట్టిగళ్లూరులో జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ పల్లెనిద్ర
- ప్రజాసమస్యల పరిష్కారంపై దృష్టి

సోంపేట: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ, నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజ్‌లు మత్స్యకార గ్రామం ఉప్పలాం పంచాయతీ బట్టిగళ్లూరులో శనివారం నుంచి ఆదివారం వరకు పల్లెనిద్ర నిర్వహించారు. గ్రామస్తులతో మమేకమై సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వాటి పరిష్కారానికి చొరవతీసుకున్నారు. ఆటోలో ప్రయాణిస్తూ ప్రయాణికులతో మాట్లాడి ప్రభుత్వ పాలన గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం బట్టిగళ్లూరులో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి పథకాల లబ్ధిని వివరించారు. ప్రజల కోసం నిరంతరం తపిస్తున్న ముఖ్యమంత్రి జగనన్నకు ప్రజలు అండగా ఉండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సోంపేట ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వర్ రెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు రౌతు విశ్వనాథం, సర్పంచ్ బట్టి మాధవరావు, పార్టీ నాయకులు సూరాడ పాపారావు, బైపల్లి రామారావు, వినోద్‌కుమార్ పండా, రాజారావు, మర్ల శంకరరావు తదితరులు పాల్గొన్నారు.


ఆటోలో ప్రయాణికులతో మాట్లాడుతున్న పిరియా విజయ


వృద్ధురాలితో మాట్లాడుతున్న జెడ్పీచైర్‌పర్సన్ పిరియా విజయ, పిరియా సాయిరాజ్

కారయ్య సేవలు చిరస్మరణీయం


గండేటి కారయ్య విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీలు, నాయకులు

టెక్కలి: యాదవులకు రాజకీయంగా ప్రత్యేక గుర్తింపు కోసం నిరంతరం పోరాటం చేస్తూ గుర్తింపు కలిగిన వ్యక్తి దివంగత గండేటి కారయ్య అని ఎమ్మెల్సీలు దువ్వాడ శ్రీనివాస్, నర్తు రామారావు అన్నారు. టెక్కలి మండలం పిట్టలసరియా గ్రామంలో యాదవ సామాజిక వర్గానికి చెందిన వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు దివంగత గండేటి కారయ్య విగ్రహాన్ని ఆదివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ కేంద్ర మంత్రి డాక్టర్ కిల్లి కృపారాణి, రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్, నాయకులు నర్తు నరేంద్ర, పాలిన శ్రీనివాస్, వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు చింతాడ మంజు, పంచాయతీ సర్పంచ్ పి.సంతోషమ్మ, ఎంపీటీసీ ఆర్.బృందావతి, గొర్రెలు, మేకలు పెంపకందారుల సంఘం అధ్యక్షుడు ఆర్.చిన్నారావు, యాదవ సామాజిక వర్గ నాయకులు చిన్ని జోగారావు, ఎస్.శంకర్, బి.తవిటయ్య, జి.గురునాథ్‌యాదవ్, పి.సుధాకర్, వైఎస్సార్‌సీపీ నాయకులు సంపతిరావు రాఘవరావు, డాక్టర్ దువ్వాడ హైందవి మోహన్, ఎ.రాహుల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

టెక్కలిలో వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యం


సమావేశంలో మాట్లాడుతు వైఎస్సార్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు, నాయకులు

టెక్కలి: రానున్న 2024 ఎన్నికల్లో టెక్కలిలో వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యంగా పనిచేసి దువ్వాడ వాణి ను ఎమ్మెల్యేగా గెలిపిస్తామని టెక్కలి నియోజకవర్గానికి చెందిన వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బగాది హరి, నూక సత్యరాజ్, తమిరె పొల్లుణరావు, జీరు బాబూరావు అన్నారు. ఇటీవల పార్టీ కేంద్ర కార్యాలయం మండల అధ్యక్షులుగా ప్రకటించిన నేపథ్యంలో ఆదివారం టెక్కలిలో మీడియా సమావేశం నిర్వహించారు. తమపై నమ్మకం ఉంచిన పార్టీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాసు, ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, టెక్కలి సమన్వయకర్త దువ్వాడ వాణి, మాజీ కేంద్ర మంత్రి కిల్లి కృపారాణి, రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్‌కు కృతజ్ఞతలు తెలిపారు. టీడీపీ వైఫల్యాలను ప్రజలకు వివరించి అచ్చెన్నాయుడుకు గుణపాఠం చెబుతామని స్పష్టం చేశారు. పార్టీ యువ నాయకురాలు డాక్టర్ దువ్వాడ హైందవి మోహన్ మాట్లాడుతూ ప్రజలంతా వైఎస్సార్‌సీపీ పక్షాన ఉన్నారని స్పష్టం చేశారు. సమావేశంలో మాజీ ఎంపీపీ సంపతిరావు రాఘవరావు, కోటబొమ్మాళి పీఏసీఎస్ అధ్యక్షుడు బాడాన మురళి, సర్పంచ్‌లు జి.మోహన్ రెడ్డి, ఎం.శంకర్, కె.కామేష్, కార్యకర్తలు ఎ.రాహుల్ కుమార్, హెచ్.దాలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో ఆత్మబంధువుగా..

కవిటి: కొజ్జీరియా పంచాయతీ పాతకొజ్జీరియాకు చెందిన వృద్ధురాలు ఆశి బనమ్మ తీవ్ర అనారోగ్యంతో శ్రీకాకుళం రిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. గ్రామవలంటీర్ గోపి ఆదివారం ఆస్పత్రికి వెళ్లి బనమ్మకు వృద్ధాప్య పెన్షన్ చెల్లించి అండగా నిలిచింది.


బనమ్మకు పెన్షన్ అందిస్తున్న వలంటీర్ గోపి

వైఎస్సార్ సీపీ పాలనలోనే అభివృద్ధి

- జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ



కొక్కిలిపుట్టుగలో సచివాలయ భవనాన్ని ప్రారంభించిన జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, పిరియా సాయిరాజ్

కంచిలి: వైఎస్సార్ సీపీ పాలనలోనే రాష్ట్రంలో సంపూర్ణ అభివృద్ధి జరుగుతోందని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. కొల్లూరు పంచాయతీ కర్తలి, సిర్తలి, సిర్తలి కాలనీ, అవరసవరియాపల్లి గ్రామాల్లో రూ.7.5 లక్షలు ఉపాధి నిధులు, రూ.3లక్షలు జెడ్పీ నిధులతో నూతనంగా నిర్మించిన అంగన్‌వాడీ భవనాలను స్థానిక సంస్థల ఎమ్మెల్సీ నర్తు రామారావు, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్‌లతో కలిసి ప్రారంభించారు. కొక్కిలిపుట్టుగలో రూ.25 లక్షల ఉపాధి నిధులతో నిర్మించిన సచివాలయ అదనపు భవనాన్ని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త పిరియా సాయిరాజ్‌తో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు ఇప్పిలి లోలాక్షి, మండల పార్టీ నేత ఇప్పిలి కృష్ణారావు, పీఏసీఎస్ అధ్యక్షుడు గుమ్మడి రామదాసు, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు లడ్డుకేశవ పాత్రో, కొక్కిలిపుట్టుగ, కొన్నాయిపుట్టుగ సర్పంచ్‌లు సేవతి సాహు, భాగ్యవతి సాహు, ఎంపీటీసీ సభ్యురాలు నీలావతి దొలాయి, మండల కో–ఆప్షన్ సభ్యుడు అనాథి దొలాయి, గంగాధర్ సాహు, భాస్కర్ మజ్జి, నేతలు దుర్గాసి ధర్మారావు, కొణపల సురేష్, పైల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

కుమార్‌నాయక్‌కు అభినందనలు

కాశీబుగ్గ: ఆంధ్రప్రదేశ్ స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోషియేషన్ పలాస యూనిట్ సమావేశంలో ఆదివారం పలాసలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలాస–కాశీబుగ్గ పట్టణానికి చెందిన రిటైర్డ్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ డాక్టర్ కుమార్‌నాయక్‌కు ఉపాధ్యక్ష బాధ్యతలు అప్పగించారు.

పార్టీ అభివృద్ధికి కృషిచేయండి

కోటబొమ్మాళి: కోటబొమ్మాళి వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్‌గా ఎంపికైన నూక సత్యరాజ్ పార్టీ అభివృద్ధి మరింత కృషిచేయాలని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు ఆదివారం సత్యరాజ్‌ను ఎమ్మెల్సీ అభినందించారు.

హెచ్‌ఆర్‌సీ పాలసీ అమలు చేయాలని వినతి

ఇచ్ఛాపురం రూరల్: మూడేళ్ల కాలపరిమితి సర్క్యులర్ రద్దు చేయాలని, హెచ్‌ఆర్‌సీ పాలసీ అమలు చేయాలని వీఓఏలు కోరారు. ఈ మేరకు ఆదివారం ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో ఎంపీపీ బోర పుష్పకు, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరావులకు వినతిపత్రం అందజేశారు.

కిడ్నీ బాధిత కుటుంబాలను ఆదుకోవాలి

వజ్రపుకొత్తూరు రూరల్: కిడ్నీ బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని కౌలు రైతు సంఘ జిల్లా నాయకుడు బమ్మిడి ఆనందరావు, ఆల్ ఇండియా పీపుల్స్ ఫోరం నాయకుడు బి.వాసుదేవరావు కోరారు. బెండిగేట్ వద్ద ప్రజా సంఘాల నాయకులతో కలిసి ఆదివారం రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షలు, బాధితులకు పింఛన్ రూ.20 వేలకు పెంచాలని కోరారు. సమావేశంలో నాయకులు ఎస్.మోహన్‌రావు, బి.రామకృష్ణ, బి.సుగుణ, ఎన్.చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

నవరాత్రి ఉత్సవాలకు శుభరాట

సోంపేట: కొర్లాం గ్రామ పంచాయతీలో నిర్వహించనున్న నవరాత్రి ఉత్సవాలకు ఆదివారం శుభరాట వేశారు. వేద పండితులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామస్తులు, ఆటో యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

అన్నదానం

కాశీబుగ్గ: స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఎదుట వినాయక ఉత్సవాల సందర్భంగా ఆదివారం అన్నదానం నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు హాజరై అన్న ప్రసాదం స్వీకరించారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

ఇచ్ఛాపురం: పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేసే ఏకైక ప్రభుత్వం వైఎస్సార్ సీపీ సర్కారే అని ఇచ్ఛాపురం నియోజవకర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ అన్నారు. పట్టణంలో గొల్లవీధిలో కొత్తగా మంజూరైన పెన్షన్లను లబ్ధిదారులకు ఆదివారం అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ ప్రచార విభాగం జిల్లా అధ్యక్షుడు తాడి ఆదిరెడ్డి, కాళ్ల దేవరాజు, కాళ్ల సత్యం, మదన్, నారాయణ పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

కంచిలి: ప్రకృతి వ్యవసాయంపై మక్కువ చూపేలా రైతుల్లో అవగాహన కల్పించాలని ప్రకృతి వ్యవసాయ విధానం మాస్టర్ ట్రైనర్ సూర్యనారాయణ సిబ్బందికి సూచించారు. కంచిలిలో ఆదివారం సోంపేట సబ్‌డివిజన్ పరిధిలోని సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. జిల్లా ప్రతినిధులు శివాజీ, మెంటర్ సత్యనారాయణ, యశోద, మండల యాంకర్ శివానందం, తులసయ్య, యూనిట్ ఇన్‌చార్జి కామరాజు పాల్గొన్నారు.

ఘనంగా శౌర్య జాగరణ యాత్ర

కంచిలి: రాష్ట్ర విశ్వహిందూ పరిషత్ భజరంగదళ్ ఆధ్వర్యంలో చేపడుతున్న శౌర్య జాగరణ యాత్ర ఆదివారం కంచిలి చేరుకుంది. మఠం కంచిలి వద్ద యాత్రా రథానికి స్థానికులు ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో రాష్ట్ర వీహెచ్‌పీ సేవా ప్రముఖ్ గుంటుకు సాయిరాం, అర్చక మందిర ప్రతినిధి సింహాద్రి ఫల్గుణరావు, జిల్లా కోశాధికారి ధర్మవరపు ఆచారి, భజరంగదళ్ ప్రతినిధి రావాడ రాజశేఖర్, ఆశి ఉమామహేశ్వరరావు, సవర అనుపతి, కుప్పిలి గజపతి తదితరులు పాల్గొన్నారు.

విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను వ్యతిరేకిద్దాం

మందస: విశాఖపట్నంలో ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణను వ్యతిరేకిద్దామని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎస్.గణపతి, మండల కార్యదర్శి ఆర్.దిలీప్‌కుమార్ పిలుపునిచ్చారు. మందసలోని అన్నపూర్ణమ్మతల్లి ఆలయంలో ఆదివారం మందస వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 5న విశాఖలో జరిగే సభను జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ఎస్.వల్లభరావు, పి.అప్పలస్వామి, టి.లక్ష్మీనారాయణ, అల్లాడ కృష్ణారావు, అప్పన్న, గణేశ్, చిరంజీవి, తాతయ్య, జగ్గారావు పాల్గొన్నారు.

కామేశ్వరికి భారతముని అవార్డు

సోంపేట: సోంపేట నటరాజ నాట్యకళామండలి అధ్యక్షురాలు ఇద్ది కామేశ్వరికి రాజమండ్రికి చెందిన స్వరమహతి కళాపరిషత్ సభ్యులు భారతముని అవార్డుతో సత్కరించారు. రాజమండ్రిలో జరిగిన భారతముని ఆరాధన ఉత్సవాల్లో నాట్యమండలి కళాకారులు పాల్గొని ప్రతిభ చాటారు. ఈ సందర్భంగా కామేశ్వరితో పాటు కళాకారులు ఇద్ది వాసుదేవ, తుమ్మత సాత్విక, కొంచాడ శ్రీలక్ష్మి, గొల్లపూడి శృతిహాసన్, ఏడిద సాత్వికలను సత్కరించారు.

స్వామినాథన్ మృతికి సంతాపం

కాశీబుగ్గ: హరిత విప్లవ పితామహుడు ఎం.ఎస్.స్వామినాథన్ మృతి పట్ల ఆంధ్రప్రదేశ్ జీడి రైతు సంఘం ప్రగాఢ సంతాపం తెలిపింది. ఈ మేరకు ఆదివారం కాశీబుగ్గ సీఐటీయూ కార్యాలయంలో స్వామినాథన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సంఘ కన్వీనర్ తెప్పల అజయ్‌కుమార్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎస్.గణపతి, కారి పురుషోత్తం, టి.రాజు, తెప్పల తాతారావు, ఎంపల్లి జోగారావు, పుక్కల్ల తాతారావు, జుత్తు కిషోర్ పాల్గొన్నారు.

పోషణ కిట్ల పంపిణీ

కోటబొమ్మాళి: స్థానిక 1, 2 అంగన్‌వాడీ కేంద్రాలకు సంబంధించిన జగనన్న సంపూర్ణ ఆరోగ్యపోషణ కిట్లను గర్భిణులు, బాలింతలకు సర్పంచ్ కాల్ల సంజీవరావు ఆదివారం పంపిణీ చేశారు.

భక్తులకు శుద్ధజలం


వాటర్‌ప్యూరిఫైర్‌ను ప్రారంభిస్తున్న కమిటీ సభ్యులు

కవిటి: స్థానిక చింతామణి అమ్మవారి ఆలయానికి వచ్చే భక్తులకు అర్చకులకు పరిశుభ్రమైన తాగునీటిని అందించేందుకు విశాఖపట్నంకు చెందిన జామి మధు, కుసుమ ప్రియ దంపతులు ఆర్‌ఓ వాటర్ ప్యూరిఫైర్‌ను ఆదివారం వితరణగా అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ పి.లక్ష్మణరావు, మాజీ సర్పంచ్‌లు బెండాళం వెంకటేశ్వరరావు, ఆరంగి మధుబాబు,"పినింటి జయరావు, పి.లక్ష్మణమూర్తి, రాంబాబు, త్రివిక్రమరావు, కళింగ వైశ్యసంఘం నాయకులు పూనా వేంకటేశం, కనగర్ల మన్మధరావు, వైశ్యరాజు నాని, ఈఓపీఆర్‌డీ శివాజీపాణిగ్రాహి, కవిటి పంచాయతీ ఈఓ వీరభద్రస్వామి తదితరులు పాల్గొన్నారు.